క్లుప్తంగా

10న రాష్ట్రస్థాయి చేనేత సదస్సు

చీరాల టౌన్: చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 10న ఈపురుపాలెంలో రాష్ట్రస్థాయి చేనేత సదస్సు నిర్వహిస్తున్నామని చేనేత ఐక్యవేదిక కార్యదర్శి శీలం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువార ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈపురుపాలెంలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి చేనేత ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. చేనేతల సమస్యల పరిష్కారం, రాజకీయ ప్రాధాన్యత అంశాలపై సమావేశం జరుగుతుందన్నారు. ఈసమావేశానికి బాపట్ల జిల్లా పరిధిలోని చేనేత కార్మికులు, సంఘాల నేతలు అందరు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉద్యాన పంటలతో లాభదాయకం


మాట్లాడుతున్న శాస్త్రవేత్త సురేఖ

వేటపాలెం: రైతులు మామిడి సాగు చేసుకోవడం ద్వారా మంచి ఆదాయం ఉంటుందని డాట్ సెంటర్ శాస్త్రవేత్త సురేఖ తెలిపారు. మండల పరిధిలోని పందిళ్లపల్లి రైతు భరోసా కేంద్రంలో మామిడి సాగు యాజమాన్య పద్ధతులు, చీడపీడల మీద రైతులకు గురువారం శిక్షణ నిర్వహించారు. మామిడి సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలు, ఎరువులు పురుగు మందుల వాడకం గురించి సీనియర్ శాస్త్రవేత్త ఓబయ్య వివరించారు. డీహెచ్ఓ జానమ్మ మాట్లాడుతూ ఉద్యానశాఖ ద్వారా రైతులకు అమలవుతున్న వివిధ పథకాలు గురించి వివరించారు. పాలీహౌస్ యాంత్రీకరణ పథకం తైవాన్ గన్‌లు 40 శాతం రాయితీపై అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ అలేఖ్య, ఏఓ ఐ కాశీవిశ్వనాథ్, ఏఈఓ గోపీ, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

చీరాల: కాంగ్రెస్ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని.. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ నాయకులు దేవరపల్లి రంగారావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర ఏడాది పూర్తి చేసుకున్నందున గురువారం పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ అవసరం ఉందని, అవినీతి మయమైన బీజేపీ పాలనకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, విజయ్, అరవింద్, మురళీ ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాత

చీరాల: పట్టణంలోని పాపరాజుతోటలోని రాధాకృష్ణ మందిరంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యుడు పోలవరపు వెంకటేశ్వరప్రసాద్ చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చుదువుని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ సీహెచ్.బాలకృష్ణ, ఎన్.బ్రహ్మం, మురళీకృష్ణ, హేమంత్‌కుమార్, గంగాధర్, నారాయణ ఉన్నారు.


అద్దంకిలో ఉట్టికొడుతున్న కృష్ణుడి వేషధారి


కొణిదెనలో కోలాట ప్రదర్శన


ఉప్పుటూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ

- వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు
- ఉట్టి కొట్టిన యువత
- నందడి చేసిన చిన్ని కృష్ణులు, గోపికలు


కారంచేడులో శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు


కారంచేడులో ఉట్టికొట్టేందుకు సిద్ధంగా ఉన్న చిన్నికృష్ణుడు

అద్దంకి/అద్దంకి రూరల్/మేదరమెట్ల/బల్లికురవ/జే.పంగులూరు: హిందువులకు అత్యంత ప్రసిద్ధి చెందిన పండుగల్లో కృష్ణాష్టమి ఒకటి. విష్ణువు ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈపండుగను జరుపుకుంటారు. అద్దంకి పట్టణంలోని హరిహర గోకుల క్షేత్రంలో వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా సిల్వర్ స్టార్‌గా నిలిచిన చిన్ని సీతాదేవికి సన్మానం, అమ్మకి వందనం కార్యక్రమంలో భాగంగా పిల్లలచే తల్లులకు వదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ, నెలవారీ పింఛన్, టీచర్లకు సన్మానం, గోశాలలో చిన్నారులకు గోపిక, కృష్ణుల వేషధారణ అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేబినెట్ సెక్రటరీ వీ ఉమా అన్నపూర్ణ, ట్రెజరర్ గ్రంధి నాగ రాజకుమారి, బీ అనంత సుజాత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

- బల్లికురవ మండలం కొణిదెనలో యజ్ఞనారాయణ మెమోరియల్ గోశాలలో కేవీ సుబ్బారావు ఆధ్వర్యంలో గోపూజ, కృష్ణుడికి షోడశోపచార పూజలు, అష్టోత్తర పారాయణ, తులసీదళాలతో పూజలు, కోలాట ప్రదర్శన గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. చేపట్టారు. కృష్ణుడికి ఇష్టమైన వెన్న అటుకులు, బెల్లాన్ని నివేదించారు. కొప్పరపాలెం, ముక్తేశ్వరం గ్రామాల్లో, రాత్రికి కొనిదెన గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.
- అద్దంకి మండలం ధర్మవరంలో యాదవ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జై భారత్ అండ్ జైహో సంస్థల జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాల స్వామి కళ్యాణం..

చినగంజాం/యద్దనపూడి/మార్టూరు/కారంచేడు: కృష్ణాష్టమిని పురస్కరించుకొని పర్చూరు మండలం ఉప్పుటూరులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీ చంద్రప్రభాకర్, వసంతలక్ష్మి, ఎం సునీత, ఎం కృష్ణ, దేవాలయ ధర్మకర్త బీ రాధాకృష్ణ, ఈఓ నాగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

- కారంచేడు గ్రామంలోని చెరువు కట్ట మీద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందిరిలో శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని అనేకమంది దంపతులు పీటల మీద కూర్చొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం కట్ట మీద ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రంగు నీరు కలిపిన కుండను పగులగొట్టేందుకు ఉత్సాహం చూపారు. పుట్టాయిపాలెం సమీపంలోని యువతీ, యువకులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో చిన్నారులను కృష్ణుడి వేషధారణలతో అలంకరించి తమ భక్తిని చాటుకున్నారు.
- చినగంజాంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ మందిరలో వాసవీ మహిళలు భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణం చేశారు. కృష్ణుడికి పంచామృతాభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు భగవద్గీత పారాయణం సందర్భంగా 18 రకాల ప్రసాదాలను తయారు చేసి శ్రీకృష్ణుడికి నివేదించారు. కృష్ణుడి జన్మదినం సందర్భంగా కేక్‌ను సైతం కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.

57 రకాల ప్రసాదాలతో నైవేద్యం ..

చీరాల: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో వేంచేసియున్న లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణుడిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి అనంతరం కృష్ణునికి 57 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం కోలాట ప్రదర్శనలు, మహిళలకు పలు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులతో పాటు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.


దర్మవరంలో ఏర్పాటు చేసిన ఉట్టికొడుతున్న యువకుడు


చీరాలలో 57 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించిన చిత్రం


కొణిదెనలో గోపూజ చేస్తున్న భక్తులు


చినగంజాం: భగవద్గీత పారాయణంలో పాల్గొన్న మహిళలు

జగనన్న ప్రభుత్వంలో ప్రతి వర్గానికి లబ్ధి


కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

జే.పంగులూరు: జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో ప్రతి వర్గానికి లబ్ధి చేకూరిందని ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో రామాంజినేయులు ఆధ్వర్యంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణచైతన్య పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం కృష్ణచైతన్య మాట్లాడుతూ పింఛన్లు రాని వారు ఎవరైనా ఉంటే వెంటనే సమస్యను అడిగి తెలుసుకోవాలన్నారు. మండలంలోని 21 గ్రామాలకుగాను 287 మందికి నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. వాటిలో అలవలపాడు 20, బూదవాడ 20, బైటమంజులూరు 28, చందలూరు 31, కల్లంవారిపాలెం 29, కొండమంజులూరు 22, కొండమూరు 13, కోటపాడు 10, ముప్పవరం 25, పంగులూరు 1–25, పంగులూరు 2–9, రామకూరు 14, రేణింగవరం 15, టి కొప్పెరపాడు 29 పింఛన్లు మంజూరయ్యాయన చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జెడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీళ, వైఎస్సార్ జిల్లా ప్రచార వింగ్ జంపాని రవి, మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు..

జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని కృష్ణచైతన్య పేర్కొన్నారు. పంగులూరు గ్రామంలో జగనన్న లే ఔట్ వద్ద ఓవర్ హెడ్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా మండలంలోని 5 గ్రామాల్లో జగనన్న లే ఔట్లకు తాగునీరు అందించేందుకు ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిని అందించనున్నట్లు తెలిపారు. దీనికోసం రూ. 77.80 లక్షల వ్యయంతో నీటి ట్యాంక్‌లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పంగులూరు లౌ ఔట్‌లో రూ. 19.80 లక్షలలో 10 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్‌తో 139 ఇళ్లకు మంచి నీటి కుళాయిలు, కొండమూరులో 60 ఇళ్లకు రూ. 14.2 లక్షలు, కొండమంజులూరులో 63 ఇళ్లకు రూ. 14.1 లక్షలు, రేణింగవరంలో 56 ఇళ్లకు రూ. 13.75 లక్షలు, ముప్పవరంలో 113 ఇళ్లకు రూ. 15.88 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటి నిర్మాణానికి గుంటూరుకు చెందిన రఘురాం హోమ్ పైప్స్ ప్రవేటు లిమిటేట్ కంపెనీతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, సర్పంచ్ జీ నాగేంద్రం రామారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్


నూతన ఫించన్లు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

- నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: నిత్యం పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదప్రజల పక్షపాతి అని చీరాల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో మున్సిపాలిటీలో నూతనంగా మంజూరు చేసిన పింఛన్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 190 నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి పాటుపడుతున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి కులాలు, పార్టీలు చూడకుండా అన్నీ రకాల పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. ఆపత్కాల సమయం నుంచి ఆర్థిక స్వావలంబన చేకూరేలా సమర్థవంతమైన పాలన చేస్తున్నప్పటికి సీఎం వైఎస్ జగన్‌పై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం గర్హనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగనన్నను చూసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు సీహెచ్.బాలకృష్ణ, పి.సుబ్బయ్య, కె.అరుణ్, బి.అనీల్, జగదీష్, ఎం.సాంబశివరావు, జి.ఎబినేజర్, కె.యానాదిరావు, లలిత, జి.ప్రభాకరరావు, పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నియోజకవ్గర ఇన్‌చార్జి వెంకటేష్


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. వైఎస్సార్ సీపీ చేపట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని గురువారం నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో మండలంలోని పాతచీరాల గ్రామ పంచాయతీలో నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అన్నీ వర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం తరుపున అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బీ జైసన్‌బాబు, ఏపీఎం సుబ్బారావు, ఆర్‌బీకె చైర్మన్ కావూరి రమణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు అంకాలరెడ్డి, అద్దంకిరెడ్డి, సుబ్బారావు, బాజి, రత్నారెడ్డి, ఆదినారాయణ, రాంబాబు, ప్రసాద్‌రెడ్డి, సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమం


వృద్ధురాలితో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి రూరల్): జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం సంతమాగులూరు మండలంలోని సజ్జాపురం గ్రామంలో ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగనన్నకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు, మండల కన్వీనర్, ఎంపీపీ సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సిబ్బంది

కారంచేడు: బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు ఇవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ కారంచేడు సెక్టార్ సూపర్‌వైజర్ హిమబిందు అన్నారు. గురువారం ఆమె మండల కేంద్రమైన కారంచేడు 7వ సెంటర్‌లో ఏర్పాటు చేసిన తల్లిపాల మాసోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామంలోని అన్ని సెంటర్‌ల అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

యద్దనపూడి: గన్నవరంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పోషకాహారం, మహిళల్లో వచ్చే బ్రెస్ట్ కాన్సర్ గురించి అవగాహన కల్పించారు. హెచ్‌ఎం వెంకటనారాయణ, సబ్ సెంటర్ అధికారి రమ్య, సూపర్‌వైజర్ సుజాత, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూతుల్లో వసతుల కల్పన

బల్లికురవ: త్వరలో జరిగే ఎన్నికల దృష్ట్యా మండలంలోని అన్ని పోలింగ్ బూతుల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుంగా వసతులు కల్పిస్తామని తహసీల్దార్ కె. రవిబాబు తెలిపారు. గురువారం కొప్పరపాడు, వైదన, గొర్రెపాడు, వెలమవారిపాలెం, కొత్తూరు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. దివ్యాంగులు, వృద్ధులు, సైతం బూత్‌లోకి నేరుగా వీల్‌చైర్‌తో వెళ్లి ఓటు వేసేలా క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ కోరారు. వీర్‌వోలు బీఎల్‌వోలు పాల్గొన్నారు.


పోలింగ్ బూత్‌లు పరిశీలిస్తున్న తహసీల్దార్

నిరక్షరాస్యులు లేని సమాజం అవసరం


విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ సరళాకరుణ్

చీరాల టౌన్: అందరూ చదువుకుంటేనే అన్నీ విధాలుగా అభివృద్ధి చెందగలం.. నిరక్షరాస్యులు లేని సమాజం కోసం అందరం పాటుపడాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరళాకరుణ్ అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఏపీ మోడల్ స్కూల్లో వయోజన విద్య చీరాల డివిజన్ పర్యవేక్షకుడు కే మనోరంజన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. మారుతున్న ప్రపంచం కోసం అక్షరాస్యతను ప్రోత్సహించడం, సుస్థిర, శాంతియుతమైన సమాజాల కోసం పునాదులు నిర్మించడం అంశంపై నిర్వహించారు. ఈపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒన్‌టౌన్ సీఐ బదిలీ

చీరాల: చీరాల ఒన్‌టౌన్ సీఐగా పనిచేస్తున్న బీ మల్లికార్జునరావు గురువారం బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయనకు బదిలి ఉత్తర్వులు అందాయి. సంవత్సరం ఏడు నెలల పాటు సీఐగా పనిచేసిన మల్లికార్జునరావు మంగళగిరి ఒన్‌టౌన్‌కు బదిలీపై వెళ్లారు. ఆయనను సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.